# పోలీసుల అదుపులో ద్విచక్ర వాహనాల దొంగ

**సంగారెడ్డి టౌన్, జూన్ 26, ప్రభాతవార్త:** గత కొన్ని రోజులుగా జిల్లా కేంద్రమైన సంగారెడ్డిలో ద్విచక్ర వాహనాలను తస్కరించుకుపోతున్న వ్యక్తికి సోమవారం సంగారెడ్డి పోలీసులు పట్టుకున్నారు. వాహనాలు పోయిన యజమానులు సంగారెడ్డి పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసును దర్యాప్తు చేస్తూ వస్తున్న పోలీసులు సోమవారం పట్టణంలో వాహనాలను తనిఖీ చేస్తున్న తరుణంలో శంకర్‌పల్లికి చెందిన వడ్డె నవీన్ (24) అనుమానాస్పందగా వ్యవహరించడంతో అదుపులోకి తీసుకుని తమదైన శైలిలో విచారించగా బైక్‌లను దొంగలించినట్లు ఒప్పుకుని 3 వాహనాలను దాచిన ప్రాంతాన్ని చూపించగా పోలీసులు 3 వాహనాలను స్వాదీనం చేసుకున్నారు. ద్విచక్ర వాహనాలను చోరికి పాల్పడిన యువకుడిని రిమాండ్‌కు తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్స్‌పెక్టర్ శ్రీధర్‌రెడ్డి పేర్కొన్నారు. కేసును చేధించడంలో కృషి సల్పిన ఎస్ఐ కోటేశ్వర్‌రావు, సిబ్బంది అన్వర్, శేఖర్‌లని ఇన్స్‌పెక్టర్ శ్రీధర్‌రెడ్డి అభినందించారు.




## రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభవం

### రాష్ట్ర టీడీపీ ప్రధాన కార్యదర్శి, మెదక్ నియోజకవర్గ ఇంచార్జి గంగాధర్‌రావు

**మెదక్ మున్సిపాలిటీ, జూన్26 ప్రభాతవార్త:** రాష్ట్ర టీడీపీ ప్రధాన కార్యదర్శి, మెదక్ నియోజకవర్గ ఇంచార్జి ఏకే. గంగాధర్‌రావు అధ్యక్షతన సోమవారం మెదక్ పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సభ్యత్వ నమోదు, మండల కమిటీలపై చర్చించారు. ఈ సమావేశంలో ఏకే. గంగాధర్‌రావు మాట్లాడుతూ త్వరలో అన్ని మండలాల్లో అన్ని కమిటీలు త్వరితగతిన పూర్తి చేసుకోవాలని తెలిపారు. రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ ఆధ్వర్యంలో పార్టీ పున: వైభవం సాధిస్తుందని తెలిపారు. రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ కీలకంగా మారుతుందని తెలిపారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంగాధర్‌రావుత్ పాటు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి అప్జల్, రాష్ట్ర తెలుగు యువత నాయకులు రమేష్ చందర్, పార్లమెంట్ ఉపాధ్యక్షులు సత్యనారాయణరెడ్డి, తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి రామస్వామిగౌడ్, నాయకులు కరీం, లక్ష్మణ్ యాదవ్, ప్రభాకర్, దమ్మూ యాదగిరి, సాహిద్ పాషా, కరుణాకర్, స్వామి, విష్ణు ముదిరాజ్, భూమాగౌడ్, దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.



దరఖాస్తులను స్వీకరిస్తున్న అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి

## సమస్యల పరిష్కారానికి ప్రజావాణి ఓ గొప్ప వేదిక : అదనపు కలెక్టర్

**సిద్ధిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** ప్రజల సమస్యలు పరిష్కరించుకోవడానికి ప్రజావాణి ఒక గొప్ప వేదిక అని జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. జిల్లా కలెక్టర్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించి మాట్లాడారు. ప్రజావాణిలో వచ్చిన ప్రతి దరఖాస్తులను పరిష్కరి ంచి ప్రజలకు న్యాయం చేయాలన్నారు. ప్రజావాణి దరఖాస్తుల పరిష్కరించడంలో అధికారులు నిర్లక్ష్యం చేయొద్దన్నారు. అనంతరం జిల్లా సంక్షేమ శాఖ అధ్వర్యంలో అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా జిల్లా అధికారులతో కలిసి తెలంగాణ ప్రభుత్వం మాదక ద్రవ్యాలతో మసి-వాటిని మానేస్తే జీవితం ఖుషి మెన్ హెడ్డింగ్‌తో మిషన్ పరివర్తన ప్రోగ్రాం పర్ డ్రగ్ సబ్ స్టాన్స్, అబ్యుస్ ప్రివెన్షన్ డిమాండ్ రిడక్షన్ సబ్ హెడ్డింగ్‌తో వికలాంగుల వయోవృద్ధుల, ట్రాన్స్ జెండర్స్ వ్యక్తుల సాధికారత శాఖ తెలంగాణ రాష్ట్ర యాంటి నార్కోటిక్స్ బ్యూరోచే జారి చేసిన గోడ పత్రికలను అధికారులతో కలిసి అయన అవిష్కరించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ యువత మాదకద్రవ్యాల వలన చెడిపోతున్నారని అవేదన వ్యక్తం చేశారు. మాదకద్రవ్యాల వలన యువత బంగారు జీవితాన్ని పాడుచేసుకుంటున్నారని తెలిపారు. మాదకద్రవ్యాల అక్రమ రవాణ అరికట్టాలన్నారు. కార్యక్రమంలో డిఅర్వో లక్ష్మికిరణ్, వివిధశాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యా రంగ సమస్యల పరిష్కారానికి ఎస్ఎఫ్ఐ రాజీలేని పోరాటాలు

### ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి దాసరి ప్రశాంత్



కలెక్టరేట్ ఎదుట ఆందోళన చేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

**సిద్దిపేట రూరల్, జూన్ 26, ప్రభాతవార్త :** విద్యా రంగంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి ఎస్ఎఫ్ఐ నిరంతరం రాజీలేని పోరాటాలు చేస్తుందని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి దాసరి ప్రశాంత్ అన్నారు. ప్రభుత్వం విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సోమవారం ఎస్ఎఫ్ఐ అధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కార్పోరేట్, ప్రైవేటు విద్యాసంస్థలు ఇష్టానుసారంగా ఫీజులు వసూలు చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు పలు సమస్యలతో ఇబ్బందులు పడుతున్న పట్టించుకోవడం లేదన్నారు. ప్రభుత్వ పాఠశాల్లో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయులను వెంటనే భర్తీ చేయాలన్నారు. సకాలంలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, దుస్తులు అందించడంలో ప్రభుత్వం విఫలమవుతుందన్నారు. పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప‌ల్‌లు, ఫీజులు వెంటనే విడుదల చేయాలన్నారు. విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వానికి ఏ మాత్రం చిత్తశుద్ధి లేదన్నారు. విద్యారంగంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించే వరకు ఎస్ఎఫ్ఐ అధ్వర ్యంలో పోరాటాలు చేస్తామన్నారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు సంజీవ్, రంజిత్‌రెడ్డి, శేఖర్, సంతోష్, భాను, కిరణ్, మధు, అరవిందు, విక్రమ్, అజయ్, నితిన్, నరేష్, రాకేష్, స ంజయ్, కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే అన్ని వర్గాలకు న్యాయం

### టిపిసిసి ఓబిసి సెల్ చైర్మన్ శ్రీకాంత్‌గౌడ్



విలేకరులతో మాట్లాడుతున్న శ్రీకాంత్‌గౌడ్

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని..కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తేవడానికి అందరం కలిసి కట్టుగా పని చేద్దామని టిపిసిసి ఓబిసిసెల్ చైర్మన్ నూతి శ్రీకాంత్‌గౌడ్ అన్నారు. జిల్లా కేంద్రంలో సోమవారం డిసిసి ఓబిసిసెల్ చైర్మన్ డాక్టర్ లక్కరసు సూర్యచంద్రవర్మ అధ్వర్యంలో పాత బస్టాండు సమీపంలో డాక్టర్ బి.అర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం అక్కడి నుంచి బిసి డిక్లరేషన్ ప్రకటించనున్న నేపథ్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడారు. బిసిలలోని 130 కులాల అభివృద్ధియే ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ బిసి డిక్లరేషన్ ప్రకటించడం జరుగుతుందన్నారు. బిఅర్ఎస్ సర్కారు అధికారంలోకి వచ్చిన నాటి నుంచి నేటి వరకు అన్ని వర్గాల ప్రజలకు తీరని అన్యాయం చేస్తుందన్నారు. కేంద్రంలోని బిజెపి సర్కారు, రాష్ట్రంలోని బిఅర్ఎస్ సర్కారు బిసిలకు చేస్తున్న అన్యాయాలను ప్రజలకు వివరిస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, మల్లికార్జునఖర్గె, టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి అదేశాల మేరకు జిల్లాల వారిగా సన్నాహక సమావేశాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. సమావేశంలో డిసిసి అధ్యక్షులు తూకుంట నర్సారెడ్డి, డిసిసి ఓబిసిసెల్ చైర్మన్ డాక్టర్ లక్కరసు సూర్యచంద్ర వర్మ, పట్టణ పార్టీ అధ్యక్షులు ఎం.డి.ఇమామ్(అత్తు), పార్టీ నాయకులు బొమ్మల యాదగిరి, గిరికొండల్‌రెడ్డి, నాయిని నర్సింహ్మారెడ్డి, కలిమొద్దీన్, శ్రీనివాస్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం కెసిఆర్‌కు ఘన స్వాగతం



కార్యకర్తలకు అభివాదం చేస్తున్న సీఎం కేసీఆర్

**పటాన్‌చెరువు, జూన్ 26, ప్రభాతవార్త:** మహారాష్ట్ర పర్యటనకు బయలుదేరిన ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో పటాన్‌చెరువులో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. నియోజకవర్గ కేంద్రమైన పటాన్‌చెరువులో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు కేసీఆర్ కాన్వాయ్‌పై పూలు చల్లుతూ తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఇదిలా ఉంటే సీఎం కేసీఆర్‌తో కలిసి ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి మహారాష్ట్ర పర్యటనకు వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అబ్ కి బార్ కిసాన్ సర్కార్ అన్న నినాదంతో సీఎం కేసీఆర్ టిఆర్ఎస్ పార్టీని భారత రాష్ట్ర సమితి పార్టీగా

**పటాన్‌చెరువు, కంది, జహీరాబాద్ సదాశివపేటలలో అపూర్వ స్వాగతం**
**రహదారి వెంట పూలవర్షం**
**బిఆర్ఎస్‌తో దేశంలో విప్లవాత్మక మార్పులు**

మార్చారని తెలిపారు. రైతాంగానికి అండగా నిలవాలన్న సమున్నత లక్ష్యంతో సీఎం కేసీఆర్ దేశవ్యాప్తంగా బిఆర్ఎస్ పార్టీని విస్తరిస్తున్నారని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో బిఆర్ఎస్ పార్టీ దేశ రాజకీయాల్లో కీలక పాత్ర పోషిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్ర అభివృద్ధికి పెనుముప్పుగా మారిన ప్రతిపక్ష పార్టీలకు తెలంగాణలో స్థానం లేదని, రాబోయే ఎన్నికల్లో డిపాజిట్లు సైతం దక్కే పరిస్థితులు లేవన్నారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో పటాన్‌చెరువు నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దడంతో పాటు రాబోయే ఎన్నికల్లో పటాన్‌చెరువులో భారీ మెజారిటీతో హ్యాట్రిక్ విజయాన్ని నమోదు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గూడెం మధుసూదన్‌రెడ్డి, పటాన్‌చెరువు ఏఎంసి చైర్మన్ విజయ్‌కుమార్, మాజీ ఎంపిపి యాదగిరి యాదవ్, పార్టీ పట్టణ అధ్యక్షులు అప్జల్, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



కేసీఆర్‌కు స్వాగతం పలికేందుకు జాతీయ రహదారిపై నిరీక్షిస్తున్న మాజీ ఎమ్మెల్యే చింత ప్రభాకర్, బిఆర్ఎస్ శ్రేణులు

### నీలం మధు ముదిరాజ్ ఆధ్వర్యంలో..

**పటాన్‌చెరువు, జూన్ 26, ప్రభాతవార్త:** సీఎం కేసీఆర్ మన రాష్ట్రంలోనే కాక మహారాష్ట్రలో దిగ్విజయంగా బిఆర్ఎస్‌ను ముందుకు నడిపిస్తున్నారని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నీలం మధు ముదిరాజ్ తెలిపారు. సీఎం కేసీఆర్ మహారాష్ట్రలో జరుగబోయే సభకు భారీ కాన్వాయ్‌లతో వెళ్తున్నా సందర్భంగా ఇస్నాపూర్‌లో నీలం మధు నాయకులు, కార్యకర్తలతో భారీగా పార్టీ జెండాలతో ఘన స్వాగతం పలికారు. దీనికి సీఎం కేసీఆర్ నీలం మధు ము దిరాజ్‌కు చేయి ఊపుతూ సాదరంగా ముందుకు సాగారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోనే కాక దేశంలో కూడా కేసీఆర్ కీలక నేతగా మారనున్నారని తెలిపారు. ఇతర రాష్ట్రాల నాయకులు సైతం అందరి చూపు బిఆర్ఎస్ వైపే ఉందని తెలిపారు. మూడోసారి ముఖ్యమంత్రి అవ్వడమే కాకుండా దేశంలో పెను సంచలనాలు తీసుకొస్తారని తెలిపారు.

### ముఖ్యమంత్రి కేసిఆర్‌కు ఘన స్వాగతం

**కంది, జూన్ 26, ప్రభాతవార్త:** మహారాష్ట్రలోని సోలాపూర్‌కు రోడ్డు మార్గంలో వెళుతున్న రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌కు మండల కేంద్రమైన కంది చౌరస్తాలో సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, హ్యాండ్లూమ్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ చైర్మన్ చింత ప్రభాకర్ పార్టీ నాయకులు, ప్రజాప్రతి నిధులతో కలిసి ఘన స్వాగతం పలికారు. రోడ్డు పక్కలోని పార్టీ శ్రేణులను చూసి ముఖ్యమంత్రి కేసిఆర్ చేతులతో సైగలు చేస్తూ వెళ్లగా నాయకులు, కార్యకర్తలు ఆనందలో మునిగితేలారు. సిఎం కేసిఆర్‌కు స్వాగతం పలికిన వారిలో మాజీ ఎమ్మె ల్యే చింత ప్రభాకర్‌తో పాటు జిల్లా పరిషత్ చైర్మన్ మంజుశ్రీ జైపాల్‌రెడ్డి, సిడిసి చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, జడ్పీటిసి సభ్యులు కొండల్‌రెడ్డి, సంగారెడ్డి మార్కెట్ కమిటి బాధ్యులు ప్రభుగౌడ్, ఆత్మ కమిటి చైర్మన్ క్రిష్ణగౌడ్, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు మధుసూదన్‌రెడ్డి, నాయకులు యస్ వెంకటేష్ తదితరులు ఉన్నారు.

### కవలంపేట వద్ద స్వాగతం పలికిన డిసిసిబి వైస్ చైర్మన్

మహారాష్ట్రకు భారీ కాన్వాయితో వెళుతున్న రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చం ద్రశేఖర్‌రావును డిసిసిబి వైస్ చైర్మన్ పట్నం మాణిక్యం మండలంలోని కవలంపేట వద్ద బిఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులతో కలిసి స్వాగతం పలికారు.

### సదాశివపేటలో..

**సదాశివపేట, జూన్ 26, ప్రభాతవార్త:** మహారాష్ట్రలో బిఆర్ఎస్ పార్టీ నిర్వహిస్తున్న కార్యక్రమంలో పాల్గొనేందుకు రోడ్డు మార్గంలో వెళుతున్న రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌ను మండల కేంద్రమైన కంది చౌరస్తాలో బిఆర్ఎస్ రాష్ట్ర నేత, పిఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్, ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షులు పులిమామిడి రాజు పార్టీ శ్రేణులతో కలిసి ఘనంగా స్వాగతం పలికారు. సిఎం కాన్వార్‌పై రాజు నేతృత్వంలో బిఆర్ఎస్ నేతలు, పిఎంఆర్ యువసేన నాయకులు సిఎం కేసిఆర్‌కు అనుకూలంగా పెద్ద ఎత్తన నినాదాలు చేస్తూ పూలవర్షం కురిపించి ఘన స్వాగతం పలికారు.

### జహీరాబాద్‌లో..

**జహీరాబాద్, జూన్ 26, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు మహారాష్ట్ర పర్యాటనకు జహీరాబాద్ నియోజకవర్గం గుండా సోమవారం వెళ్లడంతో బిఆర్ఎస్ నియోజకవర్గంలోని ఆయా మండలాల్లోని గ్రామాల నాయకులు పట్టణ శివారులోని బైపాస్ రోడ్డు వద్ద ఘనంగా స్వాగతం పలికారు. నియోజకవర్గంలోని మండల కేంద్రమైన కోహీర్ చౌరస్తా నుంచి రాష్ట్ర సరిహద్దు వరకు ఆయా చౌరస్తాల వద్ద బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు సాదరంగా స్వాగతం పలికారు. సిఎం కాన్వాయ్ చౌరస్తాల వద్దకు చేరుకోగానే నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున కేసిఆర్‌కు, బిఆర్ఎస్‌కు అనుకూలంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. సిఎం కేసిఆర్‌కు స్వాగతం పలకిన వారిలో ఆత్మ కమిటి చైర్మన్ పెంటారెడ్డి, మండల బిఆర్ఎస్ అధ్యక్షులు ఎంజి రాములు యాదవ్, పట్టణ అధ్యక్షులు సయ్యద్ మోహియోద్దిన్, ఇప్పెపల్లి సొసైటీ చైర్మన్ మచ్చేం దర్, సర్పంచ్ బంగారు సురేష్, నాయకులు ఇజ్రాయిల్ బాబి, తట్టు నారాయణ తదితరులు ఉన్నారు. జాతీయ రహదారి గుండా సిఎం కేసిఆర్ కాన్వాయ్ వెళుతుండటం, ఆయా చౌరస్తాల వద్ద నాయకులు స్వాగతం పలికారు.

### ఉమ్మర్గాలో సిఎంను కలుసుకున్న డిసిఎంఎస్ చైర్మన్

హైద్రాబాద్ నుంచి మహారాష్ట్ర పర్యటనకు భారీ కాన్వాయ్‌తో సిఎం కేసిఆర్ సోమవారం వెళుతున్న క్రమంలో మహారాష్ట్రలోని ఉమ్మర్గా వద్ద సిఎం కేసిఆర్‌ను డిసిఎంఎస్ చైర్మన్ మల్కాపురం శివకుమార్ కలుసుకున్నారు. మహారాష్ట్రలోని ఉమ్మర్గా వద్ద డిసిఎంఎస్ చైర్మన్ శివకుమార్ ఆధ్వర్యంలో పలు ఏర్పాట్లు చేశారు. సిఎం కేసిఆర్ మధ్యాహ్న భోజనం చేసే విరామ సమయంలో సిఎంను శివకుమార్ కలుసుకున్నారు. బిఆర్ఎస్ నాయకులకు శివకుమార్ ఆధ్వర్యంలో భోజన వసతి ఏర్పాటు చేశారు.



సిఎం కేసిఆర్‌కు స్వాగతం పలుకుతున్న బిఆర్ఎస్ నేత పులిమామిడి రాజు



సిఎం కేసిఆర్ కాన్వాయ్‌ని స్వాగతం పలుకుతున్న బిఆర్ఎస్ శ్రేణుల దృశ్యం



సీఎం కేసీఆర్‌కు స్వాగతం పలుకుతున్న ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి

# జనగామలో కబ్జాలే తప్పా.. అభివృద్ధి లేదు

### మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి

**చేర్యాల, జూలై 26, ప్రభాతవార్త :** జనగామ నియోజకవర్గంలో కబ్జాలే తప్పా ఎక్కడ అభివృద్ధి లేదని మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి అన్నారు. సోమవారం చేర్యాల పెద్ద చెరువు మత్తడి స్థలాన్ని అఖిలపక్ష నాయకులతో కలిసి ఆయన పరిశీలించారు. అనంతరం విలేకరులతో కొమ్మూరి మాట్లాడుతూ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి తప్పుడు పత్రాలు సృష్టించి తన కూతురు పేరు మీద రిజిస్ట్రేషన్ చేసిన విషయాన్ని తన కుతూరే స్వయంగా తెలిపడమే కాకుండా ఈ ప్రాంత ప్రజలను క్షమాణ కోరడం చేర్యాల పట్టణ ప్రజల సమిష్టి విజయంగా భావిస్తున్నామన్నారు. చేసే పని నియోజకవర్గ ప్రజలకు మేలు చేసే విధంగా ఉండాలే కాని అక్రమంగా సంపాదననే ధ్యేయంగా ఆయన వ్యవహరించడం సరైంది కాదన్నారు. రానున్న రోజుల్లో ఈ ప్రాంత ప్రజలు ముత్తిరెడ్డికి తగిన బుద్ది చెప్పడం కాయమన్నారు. ఇప్పటికైన చేసిన తప్పులను ఒప్పుకుని నియోజకవర్గ ప్రజలకు అన్యాయం, నష్టాలు జరగనివ్వనని బహిరంగంగా తెలపాలన్నారు. సస్యశ్యామలమైన జనగామ నియోజకవర్గాన్ని కక్షలు, కుతంత్రాలు పెరిగే విధంగా ముత్తిరెడ్డి రెచ్చగొడుతున్నారన్నారు. నియోజకవర్గంలో ఏ ఒక్కరికి అన్యాయం జరిగినా కాంగ్రెస్ పార్టీ మీ వెన్నంటు ఉంటుదన్నారు. కార్యక్రమంలో



మత్తడి స్థలాన్ని పరిశీలిస్తున్న మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి, అఖిలపక్షనాయకులు

సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి, మాజీ జెడ్పీటీసి కొమ్ము నర్సింగరావు, దాసరి కళావతి, వెంకటమావో, కాటం మల్లేశం, మాజీ సర్పంచ్ ఆవుశర్ల యాదయ్య, అందె బీరయ్య, అందె అశోక్, ఒగ్గు రాజు, సిద్దారెడ్డి, జీవన్‌రెడ్డి, రాగుల శ్రీనివాస్‌రెడ్డి, దాసరి శ్రీకాంత్, ఒగ్గు మల్లేశం తదితరులు ఉన్నారు.



అవగాహన సదస్సులో మాట్లాడుతున్న రోజాశర్మ

## రైతు సంక్షేమానికి ప్రభుత్వం కృషి

### జిల్లా పరిషత్ చైర్మన్ రోజాశర్మ

**చిన్నకోడూరు, జూన్ 26, ప్రభాతవార్త :** రైతుల కళ్ళల్లో అనందం చూడడమే బిఅర్ఎస్ ప్రభుత్వ లక్ష్యమని జిల్లా పరిషత్ చైర్మన్ వేలేటీ రోజాశర్మ అన్నారు. మండల పరిధిలోని గంగాపూర్‌లో సోమవారం రైతులకు పెట్టుబడి సహాయం ఖాతాల్లో జమ చేస్తున్నందుకు సిఎం కెసిఅర్, మంత్రి హరీష్‌రావు చిత్ర పటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ దేశంలో ఎక్కడ లేని విధంగా సిఎం కెసిఅర్ రైతులకు రైతు బంధు పథకం ద్వారా రైతులకు పంట పెట్టుబడి సహాయం అందిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న రైతు బంధు పథకాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. రైతులకు 24 గంటల ఉచిత కరెంటు అందిస్తున్న ఘనత సిఎం కెసిఅర్‌కే దక్కుతుందన్నారు. రైతుల సంక్షేమానికి బిఅర్ఎస్ సర్కారు అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందన్నారు. రైతులు అర్థికంగా ఎదగడానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఎఎంసి చైర్మన్ కొండం వనితర వీందర్‌రెడ్డి, సర్పంచ్ లింగారెడ్డి, శ్రీనివాస్, రైతులు పాల్గొన్నారు.

### మహిళలకు రుతు ప్రేమపై అవగాహన

సిద్దిపేట నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో మహిళలకు రుతు ప్రేమపై అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు జిల్లా పరిషత్ చైర్మన్ వేలేటీ రోజాశర్మ అన్నారు. మండల పరిధిలోని రామంచ, గంగాపూర్, పెద్దకోడూరు గ్రామాల్లో సోమవారం మహిళలకు రుతు ప్రేమపై అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ ప్రతి మహిళ రుతు ప్రేమ కప్పులు వినియోగించాలన్నారు. మంత్రి హరీష్‌రావు సహకారంతో మహిళలకు రుతు ప్రేమపై అవగాహన సదస్సులు నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రతి మహిళ అరోగ్యంపై దృష్టి పెట్టాలన్నారు. అరోగ్య మహిళ పథకం ప్రతి మహిళ సద్వినియోగం చేసుకోవాలన్నారు. రుతు ప్రేమ కప్పులతో అనారోగ్య సమస్యలు ఉండవన్నారు. ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నిషేధించాలన్నారు. స్టీల్ ప్లేట్లు, గ్లాసులు వినియోగించాలన్నారు. ఎఎంసి చైర్మన్ కొండం వనితరవీందర్‌రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి దేవకీదేవి, డాక్టర్ శాంతి, సర్పంచ్‌లు సంతోషి విక్రమాదిత్య, లింగారెడ్డి, లింగమూర్తి, శ్రీనివాస్, ఎంపిటిసిలు లక్ష్మీ యాదవరెడ్డి, సాయన్న, ఎపిఎం మహిపాల్,ఎంపిడిఓ శ్రీనివాస్, ఎపిఎం సోమిరెడ్డి, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి




తహసీల్దార్‌కు వినతి పత్రం అందచేస్తున్న దృశ్యం

**రామచంద్రాపురం, జూన్ 26, ప్రభాతవార్త:** ప్రభుత్వ ఉద్యోగ విరమణ చేసి పెన్షన్‌లు అందుకుంటున్న రిటైర్డ్ ఉద్యోగుల డిమాండ్‌లను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ సోమవారం టిఎస్ జిఆర్ఈఏ మండల కమిటి బాధ్యులు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి, తహసీల్దార్‌లకు టిఎస్‌జిఆర్ఈఏ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు వేరు వేరుగా వినతి పత్రాలు అందచేశారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు శంకరం గౌడ్, ప్రధాన కార్యదర్శి రాములులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పెన్షనర్లకు అసుపత్రులలో తమ మూలవేతనం నుంచి 1 శాతం తీసుకుని ఈహెచ్ఎస్ అమలు చేయాలన్నారు. కమ్యూనికేషన్ రికవరీని 15 సంవత్సరాల నుంచి 12 సంవత్సరాలకు తగ్గించాలని సూచించారు. రెండవ పిఆర్‌సిని నియమించి 1 జులై 2023 నుంచి అమలు చేయాలని, వెంటనే ఐఆర్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. పెండింగ్‌లో ఉన్న డిఆర్‌లు చెల్లించాలని, ప్రతి నెల 1వ తారీఖున పెన్షన్‌లను అందించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కుబేర్‌లో పెండింగ్‌లో ఉన్న బిల్లులను వెంటనే చెల్లించాలని, 398 వేతనముల స్పెషల్ టీచర్స్‌కి నోషనల్ ఇంక్రిమెంట్ ఇవ్వాలన్నారు. టిఎస్‌జిఆర్ఈఏ అసోసియేషన్‌లో 85శాతం సభ్యత్వం ఉన్నందున సంఘాన్ని గుర్తించాలని డిమాండ్ చేశారు. జీవన వ్యయం భారీగా పెరిగినందున కనిష్ట పెన్షన్‌ను 30వేల రూపాయలుగా నిర్ణయించాలని హితువు పలికారు. రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలపై చర్చించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో రిటై ర్డ్ ఉద్యోగుల సంఘం నాయకులు నాగభూషణం,శంకర్, మోహన్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, బస వరాజ్, సత్యనారాయణ, చక్రపాణి, రాఘవేంద్రచారి పాల్గొన్నారు.

### జహీరాబాద్‌లో..

**జహీరాబాద్, జూన్ 26, ప్రభాతవార్త:** పదవి విరమణ పొందిన ప్రభుత్వ ఉపాధ్యాయులు తమకు ఎదురవుతున్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా రిటైర్డ్ ఉద్యోగుల సంఘ జహీరాబాద్ శాఖ అధ్యక్షులు గడ్డం జనార్ధన్ మాట్లాడుతూ ఉద్యోగుల హెల్త్ స్కీం అమలు చేయాలన్నారు. పెన్షనర్ల నుంచి కమ్యూటేషన్ ద్వార పొందిన మొత్తంను 15 సంవత్సరాల వరకు ఉన్న కాలాన్ని 12 సంవత్సరాలకు తగ్గించాలని సూచించారు. 2వ పిఆర్‌సిని నియమిచంఇ ఐఆర్‌ను చెల్లించాలన్నారు. పెండింగ్‌లో ఉన్న రెండు డిఏలను, ఈ కుబేర్‌లో పెండింగ్‌లో ఉన్న బిల్లులను వెంటనే చెల్లించాలని వినతి చేశారు. ప్రతి నెల మొదటి తారీఖు రోజు పెన్షన్ చెల్లించేలా చూడాలన్నారు. సంఘం అధ్యక్షులు గడ్డం జనార్ధన్, ఉపాధ్యక్షులు అజీం, జిచంద్రశేఖర్, ఆర్గనైజింగ్ కార్యదర్శి బెండి చంద్రశేఖర్, ఎబాగారెడ్డి, మహమ్మద్ యాకూబ్ అలి, పబ్లిసిటీ ఆర్గనైజింగ్ కార్యదర్శి మహబూబ్ గౌరి, జిల్లా కౌన్సిలర్ ఎస్ నర్సిం లు, సంఘం బాధ్యులు సయ్యద్ వికార్ హైమద్, మహ మ్మద్ ఇబ్రహీం, శివాజీ, జి సత్యనందం, రాచయ్య, మహ మ్మద్ మోహిజ్, మహమ్మద్ వాహిద్, అబ్దుల్ ఖాదర్ తదితరులు పాల్గొన్నారు.



తహసీల్దార్‌కు వినతి పత్రం అందచేస్తున్న ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం బాధ్యుల దృశ్యం


హుస్నాబాద్ తహసీల్దార్‌కు వినతిపత్రం సమర్పిస్తున్న పెన్షనర్లు

## పెన్షనర్ల సమస్యలను పరిష్కరించండి

**హుస్నాబాద్, జూన్ 26, ప్రభాతవార్త :** రాష్ట్రంలోని పెన్షనర్ల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని హుస్నాబాద్‌కు చెందిన పెన్షనర్లు తహసీల్దార్ సమర్పించిన వినతిపత్రంలో పేర్కొన్నారు. సోమవారం వారు మాట్లాడుతూ, వివిధ అనారోగ్యకారణాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ లక్షల రూపాయలను బిల్లును చెల్లిస్తున్నందున వేతనం నుండి ఒక శాతం ప్రభుత్వం మినహాయించి పూర్తిస్థాయిలో ఎంప్లాయిమెంట్ హెల్త్‌స్కీంను అమలు చేయాలని వేడుకున్నారు. అలాగే ప్రతి నెల మొదటి తేదీన వేతనం చెల్లించాలని విజ్ఞప్తి చేసుకున్నారు. కార్యక్రమంలో అధ్యక్షుడు తక్కళ్ళపల్లి రాజ్ గోపాల్‌రావు, ప్రధాన కార్యదర్శి చందుల వీరసోమయ్య, కోశాధికారి కర్ర రాజారెడ్డి, కాయిత సత్యనారాయణరెడ్డి, కె.శశికళ, ఎండి బాషామియా, ఎస్ఆర్ సంధ్యావళి, వరయోగుల సుదర్శనస్వామి పాల్గొన్నారు.

## సురక్షితమైన ప్రయాణం అందించేది ఆర్టీసీనే


గౌరవెల్లిలో ప్రజలతో సమావేశమైన ఆర్టీసి విలేజ్ అధికారులు

**హుస్నాబాద్, జూన్ 26, ప్రభాతవార్త:** ప్రజలను సురక్షితంగా గమ్యాన్ని చేర్చి సేవలందిస్తున్నది ఒక్క ఆర్టీసీ బస్సులు మాత్రమేనని హుస్నాబాద్ డిపో మేనేజర్ వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం హుస్నాబాద్ మండలం గౌరవెల్లి గ్రామంలో విలేజిబస్ అధికారి సింగిరెడ్డి తరుపతిరెడ్డి ఆధ్వర్యంలో ఆర్టీసీ బస్సులపై అవగాహన కల్పించారు. అలాగే ఆర్టీసి సేవలపై ప్రజలతో చర్చించారు. ఈసందర్భంగా విద్యార్థులకు ఉచితంగా బస్‌పాస్‌లు అందిస్తూ శుభకార్యాలకు తక్కువ ధరతో సురక్షితంగా తీసుకెళ్లే విధంగా ఆర్టీసి సేవలందిస్తుదని వెంకటేశ్వర్లు ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ భైరగోని పుష్పలీల, ఉపసర్పంచ్ కొమ్ముల భాస్కర్, వార్డు సభ్యులు, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## నాచగిరి హుండీ ఆదాయం రూ.22.19 లక్షలు


ఆలయంలో హుండీ లెక్కింపు నిర్వహిస్తున్న దృశ్యం

**వర్గల్, జూన్ 26 (ప్రభాతవార్త):** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన నాచగిరి శ్రీలక్ష్మీ నృసింహస్వామి క్షేత్రంలో మంగళవారం ఉమ్మడి మెదక్ జిల్లా సహాయ కమిషనర్ శివరాజ్, ఆలయ కార్యనిర్వహణాధికారి కట్ట సుధాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో హుండీ లెక్కింపు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 90 రోజులుగా భక్తులు స్వామివారికి సమర్పించిన హుండీని లెక్కించగా రూ.22 లక్షల 19,630 ఆదాయం సమకూర్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్‌స్పెక్టర్ రంగారావు, సిబ్బంది సుధాకర్, నరేందర్, పాండు, నర్సింలు, విజిఎల్ అన్నపూర్ణ సేవా సమితి హైద్రాబాద్, శ్రీ సాయిరాం సేవా సమితి గజ్వేల్‌తో పాటు భక్తులు పాల్గొన్నారు.

## పాఠశాలలను తనిఖీ చేసిన జిల్లా విద్యాధికారి


మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న జిల్లా విద్యాధికారి శ్రీనివాస్‌రెడ్డి

**వర్గల్, జూన్ 26 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని నగరంతండా, అవుసులోనిపల్లి, రామక్కపేట ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలను జిల్లా విద్యాధికారి పి.శ్రీనివాస్‌రెడ్డి సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మండలకేంద్రంలోని ప్రైమరీ స్కూల్‌లో విద్యార్థుల సామర్థ్యాలను, చతురవిద ప్రక్రియలను పరీక్షించారు. అలాగే పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించడంతో పాటు మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందిస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు.

## బాలమల్లును పరామర్శించిన బిఆర్ఎస్ నేతలు

**వర్గల్, జూన్ 26 (ప్రభాతవార్త):** టిఎస్ఐసి చైర్మన్ గ్యాదరి బాలమల్లు మాతృమూర్తి అనారోగ్యంతో మృతిచెందగా విషయంతెలుసుకున్న బిఆర్ఎస్ నేతలు సోమవారం ఆయనను కలిసి పరామర్శించారు. పరామర్శించిన వారిలో జెడ్పిటిసి బాలమల్లుయాదవ్, ఎంపిపి లతారమేష్‌గౌడ్, ఎంపిటిసిల ఫోరం అధ్యక్షుడు జాలిగామ వెంకటేష్, మండల బిఆర్ఎస్ బిసిసెల్ అధ్యక్షుడు మురళీగౌడ్ తదితరులు ఉన్నారు.

## గజ్వేల్ రోటరీ క్లబ్‌కు అవార్డుల పంట

**ములుగు, జూన్ 26 (ప్రభాతవార్త):** రోటరీ క్లబ్ ఆఫ్ గజ్వేల్ గత సంవత్సర కాలంగా చేసిన సేవా కార్యక్రమాలకు గుర్తింపు లభించిందని రోటరీ క్లబ్ ఆఫ్ గజ్వేల్ అధ్యక్షుడు ఏనుగు బాపురెడ్డి తెలిపారు. 2022-23 సంవత్సరంలో క్లబ్ ద్వారా చేపట్టిన సేవా కార్యక్రమాలకు గుర్తింపుగా ఏడు అవార్డులను ఆంధ్రప్రదేశ్‌లోని గుంటూరులోగల శ్రీ కన్వెన్షన్‌లో ఆదివారం రాత్రి జరిగిన అదుర్స్ కార్యక్రమంలో రోటరీ త్రీ వన్ ఫైవ్ జీరో గవర్నర్ తాళ్ళ రాజశేఖర్‌రెడ్డి, అవార్డ్స్ కమిటీ చైర్మన్ రఘురాంరెడ్డి క్లబ్ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోటరీ క్లబ్ ద్వారా అనాథలకు ఆర్థిక తోడ్పాటును అందించామన్నారు. అలాగే సంవత్సర కాలంలో ఎన్నో సేవా కార్యక్రమాలను చేపట్టినట్లు తెలిపారు. చిన్న క్లబ్బుల విభాగంలో గజ్వేల్ ప్రథమ స్థానంలో నిలువడం సభ్యులందరి కృషితోనే సాధ్యమైందన్నారు. ఈ అవార్డులతో తమపై మరింత బాధ్యత పెరిగిందని, మున్ముందు ఇంకా సేవా కార్యక్రమాలు చేస్తూ నిరుపేదలకు అండగా ఉంటామన్నారు. కార్యక్రమంలో అసిస్టెంట్ గవర్నర్ కరుణాకర్‌రెడ్డి, గ్రామ వికాస్ చైర్మన్ చంటి, కార్యదర్శి బాబుగౌడ్, కోశాధికారి నర్సింహారెడ్డి, మాజీ అధ్యక్షుడు నర్సింహారెడ్డి, కె.నర్సింహారెడ్డి, జగదీశ్వర్ పాల్గొన్నారు.


గుంటూరులో అవార్డులు అందుకుంటున్న రోటరీ క్లబ్ సభ్యులు

# ఆ బస్సు విద్యార్థులకు ప్రత్యేకం గురు..!


ఆర్టీసీ బస్సుకు పూజలు నిర్వహిస్తున్న ఆయా గ్రామాల సర్పంచులు, గ్రామస్థులు

**చిన్నశంకరంపేట, జూన్ 26, ప్రభాతవార్త:** చిన్నశంకరంపేట మండలం టి.మాందాపూర్, మాందాపూర్ తండా, గజగట్లపల్లి గ్రామాలకు కొన్ని సంవత్సరాలు బస్సు సౌకర్యం లేకపోవడంతో విద్యార్థులు, ప్రయాణికులు నానా పాట్లు పడుతూ ఆటోలను ఆశ్రయించేవారు. గజగట్లపల్లి విద్యార్థులు ఆరవ తరగతి చదవాలంటే కాలినడకన రెండు కిలోమీటర్ల దూరంలో మదూర్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు వెళ్లాల్సిందే. అటు టి.మాందా పూర్, టి.మాందాపూర్ తండా విద్యార్థులు సైతం రెండు కిలోమీటర్ల దూరం ఉన్న మెదక్-చేగుంట ప్రధాన రహదారికివెళ్లి అక్కడ బస్సును ఎక్కి చిన్న శంకరంపేటలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కళాశాలలకు వెళ్లాల్సిందే. గ్రామస్తులు, ప్రజాప్రతిని ధులు అధికారులకు బస్సు సౌకర్యం కల్పించా లంటూ కొన్ని సంవత్సరాల నుండి మొర పెట్టుకున్న బస్సు సౌకర్యం మాత్రం ప్రారంభించలేదు. నేడు సోమవారం నాడు ఆయా గ్రామాలకు ఆర్టీసి అధికారులు బస్సును నడిపించడంతో ఆ గ్రామాల ప్రజల సంతోషానికి హద్దుల్లేవు మదూర్, సంగాయపల్లి, గవ్వలపల్లి మీదుగా చేగుంట వరకు రెండు పూటల బస్సును ఆర్టీసి అధికారులు నడుపనున్నట్లు తెలిపారు. గ్రామాల వద్దకు బస్సు రాగానే సర్పంచులు బిక్షపతిగౌడ్, శారద సుధాకర్, అవుసుల మీనా రవీందర్, గ్రామస్తులు కొబ్బరి కాయలు కొట్టి పూజలు నిర్వహించారు. బస్సు డ్రైవర్, కండక్టర్‌లను సన్మానించారు. బస్సు సౌకర్యం కల్పించడంలో కృషి చేసిన ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి, డిపో మేనేజర్ రవిచంద్‌లకు వారు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజలు, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.


పాఠశాలలను బంద్ చేయిస్తున్న ఏబివిపి నాయకులు

## హుస్నాబాద్‌లో పాఠశాలల బంద్ ....!

**హుస్నాబాద్ టౌన్, జూన్ 26, ప్రభాతవార్త :** రాష్ట్ర వ్యాప్తంగా ఏబివిపి ఆదేశాల మేరకు హుస్నాబాద్ పట్టణంలో పాఠశాలలను బంద్ చేయించారు. ఈ విషయంపై నాయకులు సావుల ఆదిత్య మాట్లాడుతూ స్కాలర్‌షిప్‌లను తక్షణమే ప్రభుత్వం అందించాలని డిమాండ్ చేశారు అలాగే కార్పొరేట్ విద్యా సంస్థల దోపిడీని అరికట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి కాంసాని రాకేష్, ఉపాధ్యక్షుడు చెన్నూరి రాజేష్, భీమగోని చరణ్, నగర సంయుక్త కార్యదర్శి అఖిల్, మణిదీప్ తదితరులు పాల్గొన్నారు.

**నర్సాపూర్‌లో...**



నర్సాపూర్‌లో పాఠశాలలు బంద్ చేయిస్తున్న ఏబివిపి సంఘం నాయకులు

**నర్సాపూర్, జూన్ 26, ప్రభాతవార్త:** ఏబివిపి ఆధ్వర్యంలో సోమవారం ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలను బంద్ చేయించారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని, పెండింగ్‌లో ఉన్న రియంబర్స్‌మెంట్ విడుదల చేయాలని, ప్రతి ఒక్క హాస్టళ్ళల్లో వసతులు కల్పించాలని డిమాండ్ చేస్తూ ఏబివిపి ఆధ్వర్యంలో పాఠశాలలను మూసి వేయించారు. ప్రభుత్వం స్పందించి పాఠశాలల్లో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. లేనిపక్షంలో పెద్దఎత్తున ఆందోళన చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏబివిపి జాయింట్ సెక్రటరి అక్షయ్‌గౌడ్, సుజిత్‌రెడ్డి, గణేశ్‌గౌడ్, కార్తీక్, కిషోర్, అర్జున్, అభి, ఆవేశ్ తదితరులు పాల్గొన్నారు.

## మర్కుక్‌లో గ్రంథాలయం ఏర్పాటు చేయాలి

**మర్కుక్, జూన్ 26 (ప్రభాతవార్త):** మండల కేంద్రంలో గ్రంథాలయం ఏర్పాటు చేయాలని కోరుతూ సామాజిక కార్యకర్త, ఆర్‌టిఐ హ్యూమన్ రైట్స్ మండల సెక్రటరీ తాండ బాలకృష్ణగౌడ్ సోమవారం ఎంపిడిఓ కార్యాలయ సూపరింటెండెంట్ ప్రభాకర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలకేంద్రంలో గ్రంథాలయం లేక విద్యార్థులు, యువత అనేక ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. మండలకేంద్రంతో పాటు గ్రామాల్లో కూడా గ్రంథాలయాలను ఏర్పాటు చేస్తే యువత భవిష్యత్తుకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. గ్రంథాలయాల ఏర్పాటుకు అధికారులు, ప్రజాప్రతినిధులు చర్యలు తీసుకోవాలని కోరారు.

## ముట్రాజ్‌పల్లిలో హిందూ శ్మశానవాటికను నిర్మించాలి


మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేస్తున్న మనోహర్ యాదవ్

**గజ్వేల్, జూన్ 26(ప్రభాతవార్త):** ముట్రాజ్‌పల్లిలో హిందూ శ్మశానవాటికను ప్రభుత్వం వెంటనే నిర్మించాలని బిజెవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు దేవులపల్లి మనోహర్‌యాదవ్ డిమాండ్ చేశారు. సోమవారం గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ విద్యాధర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముట్రాజ్‌పల్లిలో హిందూ శ్మశానవాటిక అసంపూర్తిగా నిర్మించారని వెంటనే నిధులు కేటాయించి పూర్తిస్థాయిలో నిర్మించాలన్నారు. 5, 17 వార్డులకు సంబంధించి హిందూ శ్మశానవాటికను గత మున్సిపల్ పాలకవర్గంలో అరకొర వసతులతో నిర్మించి బోరువేసి వాడకంలోకి తీసుకురాకుండా అసంపూర్తిగా వదిలేయడం సిగ్గుచేటన్నారు. సిఎం కెసిఆర్ అన్ని గ్రామాల్లో శ్మశానవాటికలు ఏర్పాటు చేస్తున్నామని చెప్పి అసంపూర్తిగా వదిలేయడం ఏమిటన్నారు. వెంటనే పూర్తిచేసి మరుగుదొడ్ల సౌకర్యం కల్పించాలన్నారు. కార్యక్రమంలో ఎస్సీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి నత్తి శివ కుమార్, బిజెవైఎం పట్టణ అధ్యక్షుడు ఆర్‌కె.యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యం

**దుబ్బాక, జూన్ 26, ప్రభాతవార్త :** ప్రమాదాల నివారణే మా లక్ష్యమని, రోడ్డు ప్రమాదంతో ఏ ఒక్క కుటుంబం రోడ్డున పడద్దనే లక్ష్యంతో ప్రతి ఒక్క వాహనదారుడికి హెల్మెట్‌ను అందించడం జరుగుతుందని కేఆర్‌ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు కోమటిరెడ్డి రజినీకాంత్ రెడ్డి అన్నారు. సోమవారం దుబ్బాక మండల పరిధిలో ఆరేపల్లి గ్రామంలో రోడ్డు ప్రమాదాల నివరణలో భాగంగా వాహనదారులకు హెల్మెంట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ద్విచక్రవాహనంపై ప్రయాణించే ప్రతి ఒక్కరు తప్పక హెల్మెట్ ధరించి క్షేమంగా ఉండాలన్నారు. రోడ్డు ప్రమాదంలో అనేక మంది యువకులు మృతి చెందగా వారి కుటుంబాలు రోడ్డున పడ్డాయన్నారు. వాహనదారుడు హెల్మెట్ ధరించడం ద్వారా రోడ్డు ప్రమాదాలను నివారించ వచ్చన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శెట్టి సంతోషలక్ష్మికృష్ణమరాజు, ఎంపిటిసి రాంరెడ్డి, ఆయ గ్రామాల సర్పంచులు గడిల్ల జనార్ధన్ రెడ్డి, రెడ్డి దేవ్‌రెడ్డి, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



హెల్మెట్లను అందిస్తున్న దృశ్యం

## సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలి : సిఐ


సైబర్ నేరగాళ్ల పట్ల ప్రజలకు అవగాహన కల్పిస్తున్న సీఐ జార్జ్

**అల్లాదుర్గం, జూన్ 26 ప్రభాతవార్త:** సైబర్ నేరగాళ్ల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సీఐ జార్జ్ సూచించారు. రెడ్డిపల్లి గ్రామంలో సోమవారం 20 మంది పోలీసులతో కార్డన్ సెర్చ్ నిర్వహించారు. గ్రామంలోని 29 ద్విచక్ర వాహనాలు, 2 ఆటోలకు సరైన పత్రాలు లేనందున వాటిని సీజ్ చేసినట్లు సీఐ జార్జ్ తెలిపారు. గ్రామంలో సీసీ కెమెరాల వినియోగంపై ప్రజలు, వాహనదారులకు అవగాహన కల్పించారు. దీంతో కెమెరాల ఏర్పాటుకు గ్రామస్థులు ముందుకు రావడంతో సీఐ జార్జ్ ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా సీఐ జార్జ్ మాట్లాడుతూ సైబర్ నేరగాళ్లు కొత్త పద్ధతిలో ఆన్ లైన్ ద్వారా ఫోన్‌లో లింక్‌లు, మేసేజ్‌లు పంపిస్తున్నారని, వాటిని ఎవరూ ఓపెన్ చేయవద్దన్నారు. కార్యక్రమంలో అల్లాదుర్గం ఎస్ఐ ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, టేక్మాల్ ఎస్ఐ రమేష్, పెద్దశంకరంపేట ఎస్ఐ బాలరాజు, రేగోడ్ ఎస్ఐ సత్యనారాయణ,ఏఎస్ఐ పెంటయ్య, గ్రామస్థులు, వాహనదారులు ఉన్నారు.

## యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి : డీఎస్పి



మాదక ద్రవ్యాల నిరోధంపై అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

**మెదక్ అర్బన్, జూన్ 26 ప్రభాతవార్త:** మహిళా, శిశు, వికలాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సోమవారం మెదక్ పట్టణంలో మాదక ద్రవ్యాల నిరోధంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా, శిశు సంక్షేమ అధికారి బ్రహ్మాజీ మాట్లాడుతూ మాదక ద్రవ్యాలను నిర్మూలించడం మనందరి బాధ్యతని అన్నారు. మాదక ద్రవ్యాల వల్ల ఎన్నో వేల కుటుంబాలు రోడ్డున పడుతున్నాయన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా డీఎస్పీ సైదులు మాట్లాడుతూ డ్రగ్స్‌ను యుక్త వయస్సు వారే కాకుండా ప్రముఖ పారిశ్రామికవేత్తలు, సెలబ్రెటీలు వాడుతున్నారని, యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండి వాటిని నిర్మూలించాలని తెలియజేశారు. నేటి యువకులే రేపటి దేశ భవిష్యత్తు అని, అలాంటి దురలవాట్లకు దూరంగా ఉండాలన్నారు. అంతకుముందు రాందాస్ చౌరస్తా నుండి బాలుర జూనియర్ కళాశాల వరకు యువకులు, అధికారులు కలిసి ర్యాలీ తీయడం జరిగింది. ఈ ర్యాలీని డీఎస్పీ సైదులు పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్‌వో నవీన్, డీఐఈవో సత్యనారాయణ, విజయ్ ఎన్జీవో అపర్ణ, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్‌గౌడ్, ఈవో పద్మలత, వివిధ కళాశాలలకు సంబంధించిన విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## రైతుబంధు నిధుల విడుదలతో రైతుల్లో ఆనందం

**-మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్**


మాట్లాడుతున్న మాదాసు శ్రీనివాస్

**గజ్వేల్, జూన్ 26 (ప్రభాతవార్త):** రైతుబంధు నిధులను రైతుల అకౌంట్‌లలో జమ చేయడం హర్షణీయమని గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ పేర్కొన్నారు. సోమవారం ఇంటిగ్రేటెడ్ మార్కెట్‌లో ఆయన మాట్లాడుతూ సిఎం కెసిఆర్ రైతుల శ్రేయస్సుకై పంట పెట్టుబడి కోసం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రైతుబంధు నిధులను రైతుల అకౌంట్‌లలో జమ చేయడం హర్షణీయమన్నారు. రైతుబంధుతో అప్పులబాధ తప్పిందని, ఆత్మహత్యలులేని తెలంగాణ ఆవిష్కృతమైందన్నారు. గతంలో కరెంటు లేక, నీళ్లురాక చాలా గోస పడ్డామని, సిఎం కెసిఆర్ సారథ్యంలో కాళేశ్వరం, మల్లన్నసాగర్, కొండపోచమ్మ సాగర్ ప్రాజెక్టులతో సాగుకు నీరు పుష్కలంగా అందుతుందన్నారు. గడిచిన తొమ్మిదేళ్లలో సాగు రెట్టింపైనా సిఎం కెసిఆర్ ముందుచూపుతో ఎక్కడ ఎరువుల కొరత లేకుండా చేస్తున్నారన్నారు. ఇది రైతు ప్రభుత్వమని, రైతుబిడ్డ పరిపాలిస్తున్న ప్రభుత్వం అని, యావత్ తెలంగాణ రైతాంగం సిఎం కెసిఆర్‌కు అండగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఉపేందర్‌రెడ్డి, డైరెక్టర్లు బాలకిషన్, భాస్కర్‌రెడ్డి, యాదగిరి, మతీన్, బాబుయాదవ్, ప్రవీణ్, నర్సింలు, పాల్గొన్నారు.

## గొల్లపల్లిలో శ్రీమల్లికార్జునస్వామికి రుద్రాభిషేకం, ప్రత్యేక పూజలు

**నర్సాపూర్, జూన్ 26, ప్రభాతవార్త:** మండల పరిధిలోని గొల్లపల్లి గ్రామంలోని శ్రీకేతకీ భ్రమరాంబిక సహిత మల్లికార్జునస్వామి ఆలయంలో సోమవారం ఆలయ నిర్మాణదాత, బిజెపి నియోజకవర్గ కన్వీనర్ వాల్దాస్ రాధామల్లేష్‌గౌడ్ దంపతుల పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా రుద్రాభిషేకం, పంచామృతాభిషేకం, నమకం, చమకం, బిల్వ పత్రాలతో ప్రత్యేక పూజలు చేశారు. పూజల అనంతరం హాజరైన భక్తులకు తీర్థ ప్రసాదాలను పంచిపెట్టారు. ఈ సందర్భంగా రాధామల్లేష్‌గౌడ్ మాట్లాడుతూ ఆలయం నిర్మించినప్పటి నుండి ఇప్పటివరకు నిత్య పూజలు, ఆదివారాల్లో ప్రత్యేక పూజలను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఎల్లప్పుడు ప్రజలను చల్లంగా చూడాలని ఆ మల్లికార్జునస్వామిని వేడుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నోటు పుస్తకాలు అందజేత

**హుస్నాబాద్, జూన్ 26, ప్రభాతవార్త :** బంజేరుపల్లి గ్రామంలోని ప్రాథమికపాఠశాల విద్యార్థులకు ఉప్పలదడియం మల్లిఖార్జునశర్మ స్మారకార్థం కూతురు విజయశరమ్మ భర్త గౌతమ్‌శర్మ సోమవారం పాఠశాలలో నోట్ పుస్తకాలు, స్టేషనరీ సామాగ్రిని అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ టి.బాలస్వామి, పాఠశాల చైర్మన్ బైరి రేఖ, ఉపాధ్యాయులు మాధవి, స్వరూపరాణి, అంగరన్‌వాడి ఉపాధ్యాయురాలు స్వరూప, యూత్ అధ్యక్షులు చేతన్, గ్రామస్థులు, తల్లితండ్రులు పాల్గొన్నారు.

## గర్భిణీలకు న్యూట్రిషన్ కిట్లు అందచేసిన ఆకుల రజిత

**హుస్నాబాద్, జూన్ 26, ప్రభాతవార్త :** సామాజిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం మున్సిపల్ చైర్‌సర్సన్ ఆకుల రజితవెంకన్న 17 మంది గర్భిణీలకు న్యూట్రిషన్ కిట్లు అందచేసారు. న్యూట్రీషన్ కిట్ వల్ల గర్భిణీలలో రక్తహీనత తగ్గించే మందులు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ రమేష్‌రెడ్డి, కౌన్సిలర్ కొంకటి నళినీదేవి పాల్గొన్నారు.

## డిఎల్ఎడ్, డిపిఎస్‌సీ ద్వితీయ సంవత్సరం శిక్షణార్థులు పరీక్ష ఫీజు చెల్లించాలి : ప్రిన్సిపాల్ రమేష్‌బాబు

**మెదక్ మున్సిపాలిటీ, జూన్ 26 ప్రభాతవార్త:** మెదక్ ఉమ్మడి జిల్లాలోని ప్రభుత్వ జిల్లా విద్యా శిక్షణా సంస్థ (డైట్), ప్రైవేట్ ఉపాధ్యాయ శిక్షణా కేంద్రాలలో శిక్షణ పొందుతున్న డీఎల్ఎడ్, డీపీఎస్‌సీ ద్వితీయ సంవత్సరపు శిక్షణార్థులు ఆగస్టు లేదా సెప్టెంబర్‌లో జరుగబోయే వార్షిక పరీక్షలు రాసే రెగ్యులర్, గతంలో అనుత్తీర్ణులైన శిక్షణార్థులు జూలై 10వ తేదీలోగా పరీక్ష ఫీజు చెల్లించాలని మెదక్ జిల్లా విద్యా శిక్షణా సంస్థ ప్రిన్సిపాల్ రమేష్‌బాబు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. రూ. 50 లేట్ ఫీజుతో జూలై 18వ తేదీలోగా చెల్లించాలని, నాలుగుగానీ, అంతకంటే ఎక్కువ సబ్జెక్ట్‌లకు రూ. 250 , మూడూ సబ్జెక్ట్‌లకు రూ. 175, రెండు సబ్జెక్ట్‌లకు రూ.150, ఒక సబ్జెక్ట్‌కు 125 రూపాయలు శిక్షణార్థులు చదువుతున్న సంస్థల్లో రెండు ఫొటోలతో పాటు చెల్లించాలని ప్రిన్సిపాల్ రమేష్ తెలిపారు.

## 28న మండల సర్వసభ్య సమావేశం

**అల్లాదుర్గం, జూన్ 26 ప్రభాతవార్త:** ఈ నెల 28వ తేదీన బుధవారం మధ్యాహ్నం 2 గంటలకు అల్లాదుర్గం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో శంకర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి మండలంలోని సర్పంచులు, ఎంపీటీసీలు, ఆయా శాఖల అధికారులు తమ పురోగతి నివేదికలతో హాజరు కావాలని కోరారు.

## సమస్యలు పరిష్కరించాలంటూ తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేత


తహసీల్దార్ నాగవర్ధన్‌కు వినతిపత్రం అందజేస్తున్న రిటైర్డ్ ఉద్యోగులు

**వెల్దుర్తి, జూన్ 26 ప్రభాతవార్త:** సోమవారం తహసీల్దార్ నాగవర్ధన్‌కు రిటైర్డ్ ఉద్యోగుల సంఘం నాయకులు వివిధ డిమాండ్‌లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రిటైర్డ్ ఉద్యోగుల సంఘం నాయకులు వెంకటరమణ మాట్లాడుతూ రిటైర్డ్ ఉద్యోగులకు హెల్త్ స్కీమ్ కల్పించాలని, రెండవ పీఆర్సీని నియమించి 2023 నుండి అమలు చేయాలన్నారు. పెండింగ్‌లో ఉన్న రెండు డీఆర్‌లను, బిల్లులను వెంటనే అమలు చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో రిటైర్డ్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి


తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగులు

**నర్సాపూర్, జూన్ 26, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సోమవారం నర్సాపూర్ ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో తహసీల్దార్ ఆంజనేయులుకు ఒక వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి నెల మొదటి తేదీన పెన్షన్ చెల్లించాలని, పెండింగ్‌లోఉన్న రెండు డిఆర్‌లు చెల్లించాలని, జీవన వ్యయం పెరిగినందున రాష్ట్ర ప్రభుత్వం పెన్షనర్లకు కనిష్ట పెన్షన్ 30 వేలుగా నిర్ణయించాలన్న తదితర సమస్యలను వెంటనే పరిష్కరించాలని వారు ఇచ్చిన వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం పెన్షనర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలోరిటైర్డ్ ఉద్యోగుల సంఘం నాయకులు మల్లారెడ్డి,జహిరొద్దీన్, యాకూబ్, సత్యనారాయణ, విఠల్, లింగారెడ్డి, జి.నర్సింలు, ఎం.నర్సింలు, రుక్కమ్మ తదితరులు పాల్గొన్నారు.

## న్యాయమైన డిమాండ్‌లను ప్రభుత్వం పరిష్కరించాలి

**-రిటైర్డ్ ఉద్యోగుల సంఘం మండల అధ్యక్షుడు సాంబ వెంకటేశం**


డిప్యూటీ తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న రిటైర్డ్ ఉద్యోగులు

**కొల్చారం, జూన్ 26 ప్రభాతవార్త:** రిటైర్డ్ ఉద్యోగులకు పూర్తిస్థాయిలో ఈహెచ్ఎస్ అమలు పరిచి, తమ న్యాయమైన డిమాండ్‌లను ప్రభుత్వం పరిష్కరించాలని కొల్చారం మండల రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు సాంబ వెంకటేశం అన్నారు. సోమవారం కొల్చారం రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహశీల్దార్ కిషోర్‌కు తమ డిమాండ్‌లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రిటైర్డ్ ఉద్యోగుల సంఘం మండల అధ్యక్షులు సాంబ వెంకటేశం మాట్లాడుతూ తమ న్యాయమైన డిమాండ్‌లను ప్రభుత్వం పరిష్కరించాలన్నారు. రిటైర్డ్ ఉద్యోగులకు ఒకటవ తేదీన జీతాలు చెల్లించాలని, ఈహెచ్ఎస్‌ను అమలు చేయాలని డిమాండ్ చేశారు. రిటైర్డ్ ఉద్యోగులకు హెల్త్ స్కీమ్ కల్పించాలని, రెండవ పీఆర్సీని నియమించి 2023 నుండి అమలు చేయాలన్నారు. పెండింగ్‌లో ఉన్న రెండు డీఆర్‌లను, బిల్లులను వెంటనే అమలు చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో రిటైర్డ్ ఉద్యోగులు గంగారాం, రమేష్‌బాబు, సుధాకర్, సంజీవరావు పాల్గొన్నారు.

## మృతి చెందిన కాంగ్రెస్ నాయకుల కుటుంబాలకు పరామర్శ

**కొల్చారం, జూన్ 26 ప్రభాతవార్త:** ఇటీవల మృతి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుల కుటుంబాలను సోమవారం టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి పరామర్శించారు. పోతంశెట్టిపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు ఎర్ర భీముడు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించడంతో కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. అలాగే కొల్చారం గ్రామానికిచెందిన చౌరిగారి కిష్టయ్య ఇటీవల గుండెపోటుతో మృతి చెందడంతో బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం అనారోగ్యానికి గురై ఇటీవల మరణించిన పార్తిగారి లక్ష్మయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆవుల రాజిరెడ్డి మాట్లాడుతూ మృతుల కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ అండగ ఉటుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లేశంగౌడ్, ఉపాధ్యక్షులు ముత్యంగారి గోవర్దన్, పట్లోరి అనిల్ కుమార్, ప్రధాన కార్యదర్శి గంగసాని మహేశ్వర్‌రెడ్డి, మైనార్టీ సెల్ అధ్యక్షులు సయ్యద్ అక్రం, యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు పుల్లబోయిన దుర్గేష్, యువజన కాంగ్రెస్ నాయకులు చౌరిగారి వెంకటేశం, గాజుల కలీం, గడ్డమీది రాములు, శంకర్, సత్యం తదితరులు పాల్గొన్నారు.

